
APTEL/25/A2326

ప్రజలకి చేరువ
సామాన్యుడి ఆయుధం




ప్రచురణ : ఆంధ్రప్రదేశ్ మంగళవారం 10-02-2026 సంపుటి : 1 సంచిక : 149 ఎడిటర్ : కుమార్ పేజీలు : 4 వెల రు : 4/-

Ongole | Srikakulam | Vizianagarm | Visakhapatnam | Rajahmundry | Kakinada | Elugu | Vijayawada | Guntur | Kurnool | Kadapa | Chittore | Warangal | Srikakulam | Hyderabad | Mehabubanagar

# కనిగిరి బీసీ హాస్టల్‌లో అక్రమాల పుట్ట

- వార్డెన్ సస్పెన్షన్, అధికారికి . ఏ బి సి. డబ్ల్యు.ఓ రవికుమార్‌కు షోకాజ్ నోటీసు!
- పిల్లలకు మెనూ ప్రకారం అందరిని భోజనం
- మౌలిక వసతులు లేకపోవడంతో ఇబ్బంది పడుతున్న పిల్లలు

**కనిగిరి : ప్రజలకి చేరువ**

కనిగిరి పట్టణంలోని బీసీ బాలుర హాస్టల్-2 లో జరుగుతున్న అక్రమాలపై జాయింట్ కలెక్టర్ పి. శ్రీనివాసులు మరియు ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి ఉక్కుపాదం మోపారు. సోమవారం రాత్రి హాస్టల్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన వీరికి దిగ్భ్రాంతికరమైన విషయాలు వెలుగులోకి వచ్చాయి. రికార్డుల్లో ఉన్న విద్యార్థులకు, వాస్తవంగా ఉన్నవారికి పొంతన లేకపోవడం, మెనూ అమలు కాకపోవడంపై జేసీ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

## బోగస్ పేర్లతో రికార్డుల మాయాజాలం......

తనిఖీ సమయంలో హాస్టల్ రిజిస్టర్‌లో 75 మంది విద్యార్థుల పేర్లు ఉండగా, ప్రత్యక్షంగా కేవలం 21 మంది మాత్రమే హాజరై ఉన్నారు. ప్రైవేట్ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల పేర్లను కూడా హాస్టల్ రికార్డుల్లో చేర్చి, ప్రభుత్వం నుంచి నిధులు కాజేస్తున్నట్లు అధికారులు గుర్తించారు. దీనిపై సిబ్బందిని ప్రశ్నించగా వారు నీళ్లు నమిలారు. దుర్భర పరిస్థితుల్లో విద్యార్థులు విద్యార్థులతో ముఖాముఖి మాట్లాడిన జేసీ మరియు ఎమ్మెల్యేలకు పిల్లలు తమ గోడును వెళ్లబోసుకున్నారు.

## పిల్లలకు అరకొర భోజనం అందిస్తున్న సిబ్బంది.....

మెనూ ప్రకారం భోజనం అందడం లేదని, కనీసం సాయంత్రం స్నాక్స్ కూడా ఇవ్వడం లేదని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేశారు.

## నిధుల దుర్వినియోగం.....


హాస్టల్‌కు సొంత ప్రభుత్వ భవనం ఉన్నప్పటికీ, నెలకు 35,000 భారీ అద్దె చెల్లిస్తూ ప్రైవేట్ భవనంలో నడపడంపై ఎమ్మెల్యే ఒక నరసింహ రెడ్డి అధికారుల దృష్టికి తీసుకువెళ్ల పట్టించుకోవట్లేదు అని తెలిపారు. దీనిపై జాయింట్ కలెక్టర్ స్పందించి త్వరలోనే ప్రభుత్వ భవనముకు పిల్లలను తరలిస్తామని ఆయన తెలియజేశారు.

## పిల్లలకు హాస్టల్లో కనీస వసతులు శూన్యం....

భారీగా అద్దె చెల్లిస్తున్నా, బాత్రూంలు అపరిశుభ్రంగా ఉన్నాయని, కనీసం లైట్లు కూడా లేని చీకటి పరిస్థితుల్లో పిల్లలు ఇబ్బంది పడుతున్నారని జేసీ ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారులపై వేటు ఈ అక్రమాలకు బాధ్యులుగా గుర్తించిన వార్డెన్ చెన్నయ్యను తక్షణమే సస్పెండ్ చేయాలని జేసీ శ్రీనివాసులు ఆదేశించారు. విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహించినందుకు కనిగిరి బీసీ వెల్ఫేర్ అధికారి ఏ. బి సి. డబ్ల్యు.ఓ రవికుమార్‌కు షోకాజ్ నోటీసులు జారీ చేశారు. తాత్కాలిక వార్డెన్‌గా వెంకటేశ్వర్లును నియమిస్తూ నిర్ణయం తీసుకున్నారు.ప్రభుత్వ నిధులను పక్కదారి పట్టిస్తూ, విద్యార్థుల కడుపు కొట్టే సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకుంటాం. హాస్టల్ రికార్డులను సమగ్రంగా తనిఖీ చేసి నివేదిక ఇవ్వాలని జిల్లా అధికారులను ఆదేశించారు.ఈ తనిఖీ కార్యక్రమంలో కనిగిరి తహశీల్దార్ ఎం. జయలక్ష్మి మరియు ఇతర రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.
















# ఆకస్మిక తనిఖీ నిర్వహించిన శాసనసభ్యులు ముత్తుముల






**కొమరోలు : ప్రజలకు చేరువ**
కొమరోలు మండలం రాజుపాలెం గ్రామంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి ఆకస్మికంగా సందర్శించారు. విద్యార్థులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలు, అభ్యాస పరిస్థితులు, వసతులపై వివరంగా తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఇంటర్మీడియట్ తరగతులకు ఫిజిక్స్ మరియు మ్యాథమెటిక్స్ సబ్జెక్టులకు ఉపాధ్యాయులు లేరని తెలుసుకుని ఆశ్చర్యం వ్యక్తం చేశారు. గ్రామీణ ప్రాంతాల విద్యార్థులు కూడా నాణ్యమైన విద్య పొందాల్సిన హక్కు కలిగి ఉన్నారని, ఉపాధ్యాయుల కొరత వెంటనే భర్తీ చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. పాఠశాలలో ప్రాథమిక వసతుల పరిస్థితిని పరిశీలించిన శాసనసభ్యులు, మరుగుదొడ్లు పరిశుభ్రంగా లేకపోవడం, మినరల్ వాటర్ ప్లాంట్ పనిచేయకపోవడం వంటి అంశాలపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. విద్యార్థుల ఆరోగ్యం మరియు పరిశుభ్రతపై ఎలాంటి నిర్లక్ష్యం సహించబోమని స్పష్టం చేశారు. పాఠశాలలో తక్షణమే శుభ్రత చర్యలు చేపట్టి, మినరల్ వాటర్ ప్లాంట్‌ను మరమ్మతు చేయాలని అధికారులకు సూచించారు. తరువాత శాసనసభ్యులు విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేసి, ఆహారం నాణ్యతను పరిశీలించారు. ఆహారం రుచిగా లేకపోవడం మరియు నాణ్యతలో లోపాలు ఉన్నట్లు గుర్తించి, విద్యార్థులకు పోషకాహారం అందించడం ప్రభుత్వ బాధ్యత అని అన్నారు. భోజన నాణ్యతపై ప్రత్యేక పర్యవేక్షణ ఏర్పాటు చేయాలని, అవసరమైన మార్పులు వెంటనే చేయాలని ఆదేశించారు. ఈ సందర్శన సందర్భంగా శాసనసభ్యులు మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న పేద మరియు గ్రామీణ విద్యార్థులకు మెరుగైన విద్య, ఆరోగ్యకరమైన వాతావరణం, సమగ్ర వసతులు అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. విద్యార్థుల భవిష్యత్తు కోసం అవసరమైన ప్రతి చర్య తీసుకుంటామని, సమస్యల పరిష్కారంలో ఎలాంటి రాజీ ఉండదని హామీ ఇచ్చారు. లికార్యక్రమంలో మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ గోడి ఓబుల్ రెడ్డి , మాజీ జడ్పీటీసీ కుప్పా రంగసాయి , సొసైటీ బ్యాంక్ చైర్మన్ దుత్తా బాల ఈశ్వరయ్య , తోట వెంకటేశ్వర్లు , సీలం ప్రభాకర్ రెడ్డి, దాదా భాషా, పోస్ట్ మాభూఖాన్, ఎర్రబోయిన సుబ్బయ్య , స్థానిక నాయకులు, అధికారులు, తదితరలు తనకి కార్యక్రమంలో పాల్గొన్నారు

# నేడు కనిగిరి లో 2K వాక్ - కార్యక్రమం




**కనిగిరి : ప్రజలకు చేరువ**
ఒంగోలు పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహ రెడ్డి ఆధ్వర్యంలో ఈ భారీ నడక కార్యక్రమం నిర్వహించబడుతోంది.
ఉదయం 6 గంటలకు ప్రారంభం కానున్నట్లు కనిగిరి శాసనసభ్యులు తెలియజేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా జిల్లా కలెక్టర్ , నూకసాని బాలాజీ హాజరవుతారని ఆయన తెలియజేశారు. ఈ 2K వాక్ రన్ కరెంట్ ఆఫీస్ పామూరు బస్టాండ్,అమరావతి గ్రౌండ్ బైపాస్ జంక్షన్ (ఆంజనేయస్వామి దేవాలయం వరకు నిర్వహించబడుతుంది. ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్కరు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరడం జరిగింది.

# కనిగిరిలో వైకాపాకు షాక్ టీడీపీలో చేరిన 51 కుటుంబాలు





**పామూరు : ప్రజలకి చేరువ**
నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ బలోపేతమే లక్ష్యంగా ఎమ్మెల్యే, ఒంగోలు పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి ఆధ్వర్యంలో పార్టీ చేరికలు జోరుగా సాగుతున్నాయి. తాజాగా సోమవారం కనిగిరిలోని అమరావతి గ్రౌండ్స్‌లో నిర్వహించిన కార్యక్రమంలో వైకాపాకు చెందిన 51 కుటుంబాలు టీడీపీలో చేరాయి. పామూరు మండలం బోడవాడ, అయ్యన్నకోట గ్రామాలకు చెందిన సుమారు 51 కుటుంబాలు వైకాపాను వీడి టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. పార్టీలో కి సాదరంగా ఆహ్వానించి పార్టీలో చేరిన వారికి ఎమ్మెల్యే ముక్కు ఉగ్రనరసింహారెడ్డి పసుపు కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధి టీడీపీతోనే సాధ్యమని నమ్మి పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికీ అండగా ఉంటామని హామీ ఇచ్చారు. కొత్తగా చేరిన వారు పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్తూ, పార్టీ బలోపేతం కోసం నిరంతరం కష్టపడి పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపీకి చెందిన పలువురు కీలక నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆరోగ్య కేంద్రంను ఆకస్మిక తనిఖీ చేసిన శాసనసభ్యులు ముత్తుముల..






**కొమరోలు : ప్రజలకు చేరువ**
కొమరోలు మండలం రాజుపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ను శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి ఆకస్మికంగా సందర్శించారు. ఆసుపత్రిలో అందుతున్న వైద్య సేవలు, రోగులకు కల్పిస్తున్న సౌకర్యాలు, ఔషధాల లభ్యత వంటి అంశాలను స్వయంగా పరిశీలించారు. ఈసందర్భంగా ఆసుపత్రికి వచ్చిన రోగులతో మాట్లాడి వారి సమస్యలు, వైద్య సేవలపై.అభిప్రాయాలను తెలుసుకున్నారు. డా.వేణు గోపాల్ రెడ్డి మరియు సిబ్బంది మందుల కొరత మరియు రోగులు, సామాన్యులు వేచి ఉండుగది ని, అనారోగ్యంతో, నడవలేని రోగులను ఆసుపత్రి లోపలికి తీసుకువచ్చేందుకు సదరు ఇబ్బంది తెలిపారు శాసనసభ్యులు వెంటనే వీల్ చైర్ ఏర్పాటు చేశారు అలాగే ఆసుపత్రిలో పరిశుభ్రత, తాగునీటి సౌకర్యం, మరుగుదొడ్ల నిర్వహణపై శాసనసభ్యులు అవసరమైన ఔషధాలు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని, అత్యవసర సేవలు మరింత మెరుగుపరచాలని సూచించారు ఈ సందర్భంగా శాసనసభ్యులు మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడం ప్రభుత్వం లక్ష్యమని, ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రజలకు నమ్మకమైన ఆరోగ్య కేంద్రంగా మారాలని అన్నారు. ప్రజల ఆరోగ్యం మరియు సంక్షేమం కోసం అవసరమైన ప్రతి చర్య తీసుకుంటామని హామీ ఇచ్చారు. అధికారులు, వైద్య సిబ్బంది తమ బాధ్యతలను నిబద్ధతతో నిర్వహించాలని సూచించారు. అనంతరం అనారోగ్యంతో ఉన్న వారికి ప్రత్యేక శ్రద్ధ చూపుతూ మంచి వైద్యం అందిస్తున్నందుకు డా.వేణు గోపాల్ రెడ్డి ని ప్రత్యేకం గా అభినందించారు. కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ గోడి ఓబుల్ రెడ్డి , మాజీ జెడ్పిటిసి కుప్పా రంగసాయి , సొసైటీ బ్యాంక్ చైర్మన్ దుత్త బాలఈశ్వరయ్య ,తోట వెంకటేశ్వర్లు , శీలం ప్రభాకర్ రెడ్డి , పోస్ట్ మాబుఖాన్ , ఎర్రబోయిన సుబ్బయ్య , స్థానిక నాయకులు అధికారులు తదితరులు తనికీలో పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే ఉగ్ర సమక్షంలో 34 కుటుంబాల టిడిపి చేరిక

**సి ఎస్ పురం, ప్రజలకు చేరువ ఫిబ్రవరి 9**
మండలంలోని డి.జి.పేట గ్రామానికి చెందిన 34 కుటుంబాలు సోమవారం వైఎస్ఆర్సిపి పార్టీని వీడి తెలుగుదేశం పార్టీ లో చేరారు కనిగిరి పట్టణంలోని అమరావతి గ్రౌండ్ నందు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో కనిగిరి శాసనసభ్యులు, జిల్లా టిడిపి అధ్యక్షులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి సమక్షంలో ఈ చేరిక జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నూతనంగా పార్టీలో చేరిన వారికి టిడిపి కండువాలు వేసి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి మాట్లాడుతూ, ప్రజల ఆశయాలకు అనుగుణంగా అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా టిడిపి పని చేస్తుందని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తూ, ప్రతి కుటుంబానికి న్యాయం జరిగేలా కృషి చేస్తామని భరోసా ఇచ్చారు. పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికి సముచిత గౌరవం, అవకాశాలు కల్పిస్తామని



అన్నారు. అలాగే టిడిపిలో చేరిన పలువురు మాట్లాడుతూ, స్థానిక అభివృద్ధి, పారదర్శక పాలన కోసం టిడిపి విధానాలు ఆకర్షించాయని తెలిపారు. ప్రజల సమస్యల పరిష్కారానికి ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి చూపుతున్న చొరవకు మద్దతుగా టిడిపిలో చేరినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు బొబ్బూరి రమేష్, రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలి సభ్యులు డాక్టర్ బొమ్మనబోయిన వెంకటేశ్వర్లు, సింగిల్ విండో అధ్యక్షులు చెరుకుపల్లి వెంకటరెడ్డి, టిడిపి సీనియర్ నాయకులు మన్నేపల్లి శ్రీనివాసులు, యన్ సి మాలకొండయ్య, క్లస్టర్ ఇంచార్జి కోనంగి వెంకటకొండయ్య, మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు కూటగుళ్ల మహబూబ్ బాషా, పాలిశెట్టి సత్యం, పావని తిరుపతయ్య, సంగిశెట్టి పీరయ్య, పోకల మాల్యాద్రి తదితరులు పాల్గొన్నారు

# ప్రజా దర్బార్ కార్యక్రమంలో పాల్గొన్న శాసనసభ్యులు ముత్తుముల





**గిద్దలూరు పట్టణం : ప్రజలకు చేరువ**
గిద్దలూరు పట్టణం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశానుసారం గిద్దలూరు నియోజకవర్గ శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమంలో భాగంగా నియోజకవర్గ , పట్టణ ప్రజలు తమ సమస్యలను అర్జీల రూపంలో శాసనసభ్యులు కి తెలిపారు అందులో కొన్ని సమస్యలను అధికారులతో మాట్లాడి వెంటనే పరిష్కరించగా, మిగిలిన సమస్యలను త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు శాసనసభ్యులు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు మాట్లాడుతూ దూర ప్రాంతాల వారిని ఉద్దేశించి వారి వద్దకే అధికారులు వచ్చి సమస్యలు తెలుసుకొని పరిష్కరించేలా కూటమి ప్రభుత్వం మరియు గౌరవ ముఖ్యమంత్రి వర్యులు పేద ప్రజలకు అన్ని విధాలుగా సహకారం అందించేందుకు కట్టుబడి ఉన్నారని "ప్రజల వద్దకే పాలన" అనే ఉద్దేశంతో నియోజకవర్గ స్థాయిలో కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని తెలిపారు. అభివృద్ధి మరియు ప్రజా సంక్షేమంలో కూటమి ప్రభుత్వం ఎల్లప్పుడూ ముందుంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు, పట్టణ నాయకులు, పార్టీ కార్యకర్తలు, తదితరులు పాల్గొనీ అర్జీలు అందించారు.

# బ్రహ్మంగారి మఠం అభివృద్ధికి నిధులు

**– కేంద్రానికి ఎంపీ పుట్టా మహేష్ కుమార్ విజ్ఞప్తి.**



ప్రజలకు చేరువ
పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి మఠం అభివృద్ధి ప్రాజెక్టుకు మోక్షం కలిగించాలని ?కేంద్ర పర్యాటక శాఖా మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ ను ఎలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ కోరారు. ?పుట్టిన ప్రాంతం అభివృద్ధి మర్చిపోని ఎంపి పుట్టా మహేష్ కుమార్ ?.. వచ్చే ఆర్థిక సంవత్సరంలో నిధుల కేటాయింపు చేస్తామని కేంద్ర మంత్రి నుంచి హామీ తీసుకున్నారు.?ఆంధ్రప్రదేశ్‌లోని కడప జిల్లాలో ఉన్న శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి మఠం కోసం ప్రసాద్ (తీర్థయాత్ర పునరుజ్జీవనం మరియు ఆధ్యాత్మిక వృద్ధి డ్రైవ్-ప్రసాద్) పథకం కింద నిధులు మంజూరు చేయాలని ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ కేంద్రాన్ని కోరారు. ఢిల్లీలో తన తండ్రి, మైదుకూరు ఎమ్మెల్యే సుధాకర్ యాదవ్ తో కలిసి కేంద్ర పర్యాటక శాఖా మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ ను కలిసిన ఎంపీ ఈ మేరకు కేంద్ర మంత్రికి వినతి పత్రం అందజేశారు. బ్రహ్మం గారి మఠం విషయంలో, ప్రతిపాదిత అభివృద్ధి పనులకు సంబంధించిన వివరణాత్మక ప్రాజెక్టు నివేదికను (డిపిఆర్) ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ద్వారా కేంద్ర పర్యాటక మంత్రిత్వ శాఖకు ఇప్పటికే సమర్పించినట్లు చెప్పిన ఎంపీ, శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి మఠం యొక్క మత, చారిత్రక మరియు సాంస్కృతిక ప్రాముఖ్యతను కేంద్ర మంత్రికి వివరించారు. ఈ క్షేత్రానికి ఆంధ్రప్రదేశ్ తో పాటు ఇతర రాష్ట్రాల నుండి వేలాదిగా భక్తులు వస్తారని, "ప్రసాద్ " పథకం కింద మౌలిక సదుపాయాలను మెరుగుపరచి మఠాన్ని అభివృద్ధి చేయడం వల్ల యాత్రికుల సౌకర్యాలు పెరిగి, ఆధ్యాత్మిక పర్యాటకానికి ప్రోత్సాహం లభించడంతో పాటు స్థానిక ఉపాధి అవకాశాలు పెరుగుతాయని ఎంపీ వివరించారు.కేంద్ర మంత్రిని కలిసిన అనంతరం ఎంపీ మీడియాకు ఒక ప్రకటన విడుదల చేశారు. కడప జిల్లాతో పాటు ఆంధ్రప్రదేశ్ ప్రజలందరికీ పుణ్యక్షేత్రంగా విరాజిల్లుతున్న వీరబ్రహ్మేంద్ర స్వామి మఠం అభివృద్ధి ప్రాజెక్టు గురించి కేంద్రమంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ తో మాట్లాడటం జరిగిందని, 2026-27 ఆర్థిక సంవత్సరంలో నిధుల కేటాయింపు చేస్తామని హామీ ఇచ్చారని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ వెల్లడించారు.

# ప్రజా సమస్యల పరిష్కారమే ప్రజా దర్బార్ లక్ష్యం

**– శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి**





గిద్దలూరు : ప్రజలకు చేరువ
ప్రజల సమస్యల సత్వర పరిష్కారమే లక్ష్యంగా ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు శాసనసభ్యులు ముత్తుముల అశోక రెడ్డి పేర్కొన్నారు. సోమవారం గిద్దలూరు తెలుగుదేశం పార్టీ ఆఫీసు నందు ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రజల నుండి విశేష స్పందన లభించింది. ప్రజలు అధిక సంఖ్యలో హాజరై తమ ఫిర్యాదులను, వినతులను విన్నవించారు. అధికారులతో మాట్లాడి పలు సమస్యలను అక్కడికక్కడే శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి పరిష్కరించారు. సమస్యల పరిష్కరించడానికి ఏర్పాటుచేసిన ప్రజా దర్బార్ ను ప్రజలంతా సద్వినియోగం చేసుకోవాలని శాసనసభ్యులు ముత్తుముల అశోక రెడ్డి సూచించారు. అధికారులు ప్రజలకు జవాబుదారీగా ఉండాలన్నారు.

# 12న దేశ వ్యాపిత సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలి

ప్రజలకు చేరువ
కార్మికులు పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలు నిర్వీర్యం చేసి కార్పోరేట్,బడా పెట్టుబడిదారులకు అనుకూలంగా కార్మికులకు తీవ్ర నష్టం తెచ్చే విధంగా కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం తెచ్చిన 4 లేబర్ కోడ్స్ రద్దు చేసి 29 కార్మిక చట్టాలు యధాతదంగా అమలు చేయాలని కోరుతూ ఈనెల 12 న జరుగనున్న దేశవ్యాపిత సార్వత్రిక సమ్మె విజయవంతం చేయాలని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు కోనాల భీమారావు,సీఐటీయూ జిల్లా కార్యదర్శి పివి ప్రతాప్ సంయుక్తంగా పిలుపునిచ్చారు.సమ్మె విజయవంతం కోరుతూ సోమవారం తణుకు పట్టణంలో ఏఐటీయూసీ, సీఐటీయూ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా భీమారావు, ప్రతాప్ మాట్లాడుతూ నరేంద్రమోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 12 ఏళ్ళ కాలంలో కార్మిక హక్కులు,చట్టాలు పరిరక్షణ కోరుతూ ఇప్పటికి 7 సార్వత్రిక సమ్మెలు నిర్వహించడం జరిగిందని ఫిబ్రవరి 12 న జరిగేది 8 వ సమ్మె అన్నారు.లేబర్ కోడ్స్ తో తమను కట్టుబానిసలుగా మార్చొద్దంటూ కార్మిక వర్గం గొంతెత్తి నిర్విరామంగా పోరాడుతుంటే నరేంద్ర మోడీ ప్రభుత్వం చలించడం లేదని కార్పోరేట్ లకు ఊడిగం చేయడమే లక్ష్యంగా పనిచేస్తున్నారన్నారు. దేశంలో 40 నుంచి 50 కోట్లుగా వున్న కార్మికుల జీవించే హక్కు హరించి వేస్తున్నారన్నారు.కార్మికుల మనుగడ కోసం హక్కుల రక్షణ కోసం జరుగుతున్న సమ్మెలో కార్మికులు అధికసంఖ్యలో పాల్గొని సమ్మె



విజయవంతం చేయాలని భీమారావు కోరారు. సీపీఐ తణుకు పట్టణ కార్యదర్శి బొద్దాని నాగరాజు, సీపీఎం పట్టణ కార్యదర్శి ఎ అజయకుమారి, సీపీఐ తణుకు ఏరియా కార్యదర్శి సికిలే పుష్పకుమారి, అక్కమాంబ టెక్స్ టైల్స్ స్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్ కార్యదర్శి చిక్కాల దుర్గా ప్రసాద్,సత్యనారాయణ స్పిన్నింగ్ మిల్స్ స్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్ కార్యదర్శి దాకే మునలయ్య, వానబరీ యూనియన్ నాయకుడు గుబ్బల గోపి, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు మందుల ముత్తయ్య, నీలాపు ఆదినారాయణ, మెడికల్ రిప్రజెంటీటివ్ యూనియన్ నాయకులు రమేష్, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# సేవా దృక్పథం ఎమ్మెల్యే పుట్టినరోజు సందర్భంగా కేజీబీవీకి కుర్చీల పంపిణీ



కనిగిరి, ఫిబ్రవరి 09: ప్రజలకు చేరువ
ప్రజలకు సేవ చేయడమే పరమావధిగా భావించే కనిగిరి శాసనసభ్యులు, ఒంగోలు పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహ రెడ్డి పుట్టినరోజు వేడుకలు నిన్న ఘనంగా ముగిశాయి. ఈ వేడుకల కొనసాగింపుగా నేడు పట్టణంలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఇందులో భాగంగా స్థానిక కేజీబీవీ పాఠశాలకు కుర్చీలను పంపిణీ చేశారు.

### దాతృత్వం చాటుకున్న వార్డు అధ్యక్షులు

కనిగిరి టౌన్ 7వ వార్డు (కొత్తూరు) టీడీపీ అధ్యక్షులు పిల్లి కిరణ్ కుమార్ రెడ్డి ఈ సేవా కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. పాఠశాలకు కుర్చీలను తన సొంత ఖర్చులతో అవసరమైన కుర్చీలను కొనుగోలు చేసి పాఠశాల సిబ్బందికి అందజేశారు. తన నాయకుని పుట్టినరోజున ఆడంబరాలకు పోకుండా, పాఠశాలకు ఉపయోగపడే పని చేయడం పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. మౌలిక సదుపాయాల కల్పనలో భాగంగా కుర్చీలను అందజేసిన పిల్లి కిరణ్ కుమార్ రెడ్డికి మరియు టిడిపి నాయకత్వానికి పాఠశాల ఉపాధ్యాయులు మరియు సిబ్బంది ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీకి చెందిన పలువురు కీలక నేతలు పాల్గొని పంపిణీ కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. కార్యక్రమంలో టిడిపి ఒంగోలు పార్లమెంట్ సహాయక కార్యదర్శి షేక్ షరీఫ్,టీడీపీ కనిగిరి పట్టణ అధ్యక్షులు షేక్ ఫిరోజ్, తెలుగు యువత అధ్యక్షులు అచ్చాల రవి, వీరితో పాటు పార్టీ నాయకులు ఉండేలా శ్రీను, తమ్మినేని సురేంద్ర, షేక్ నిజాముద్దీన్, చిలకపాటి లక్ష్మయ్య, కొబ్బరిబోండాల సుబ్బారావు, నీలిశెట్టి అంజి నాయుడు, నాగ పాతూరు, షేక్ జిలానీ, బేరీ రాజమోహన్ రెడ్డి, షేక్ ఆరిఫ్, వళ్ళుపూ బాలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అమెరికాతో వాణిజ్య ఒప్పందాన్ని రద్దు చేయాలి

ప్రజలకు చేరువ
అఖిల భారత ఐక్య రైతు సంఘం రాష్ట్ర నాయకుల సమావేశం ఫిబ్రవరి 9న కుక్కునూరు సిపిఐ ఎంఎల్ ప్రజాపందా పార్టీ కార్యాలయంలో జరిగినది. ఈ సమావేశంలో అఖిలభారత ఐక్య రైతు సంఘం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్యదర్శి ఎస్కే గౌస్ మాట్లాడుతూ, రైతులకు నష్టం చేసే భారతదేశ.. అమెరికా వాణిజ్య ఒప్పందాన్ని అఖిలభారత ఐక్య రైతు సంఘం తీవ్రంగా వ్యతిరేకిస్తుందన్నారు.కేంద్ర నరేంద్ర మోడీ ప్రభుత్వం అమెరికాకు లొంగిపోయి ఏకపక్షంగా అమెరికాతో ఫ్రీ ట్రేడ్ అగ్రిమెంట్ చేసుకున్నాయని, ఈ అగ్రిమెంట్ అమలు అయితే అమెరికా నుండి మొక్కజొన్న, పత్తి, సోయాబీన్ తదితర పంటలు దిగుమతి అవుతాయని,అమెరికాలో వ్యవసాయ



రంగానికి అక్కడ ప్రభుత్వం 50% సబ్సిడీ ఇస్తుందని తెలిపారు.మన దేశంలో వ్యవసాయ రంగానికి భారత ప్రభుత్వం 3% మాత్రమే సబ్సిడీ ఇస్తుందని, మన దేశ వ్యవసాయ ఉత్పత్తి ఖర్చులతో పోలిస్తే అమెరికా వ్యవసాయ ఉత్పత్తులు చాలా కారు చౌకగా ఉత్పత్తి అయి, అమెరికా వ్యవసాయ ఉత్పత్తులు ఈ ఒప్పందంతో మన దేశంలో విచ్చలవిడిగా దిగుమతి అవుతాయని ఆవేదన వ్యక్తం చేశారు. మన రైతాంగం పండించిన పంటలు అమ్ముకునే దారి లేక 9 కోట్ల మంది రైతులు దివాలా తీస్తారని,రానున్న ఐదేళ్ల కాలంలో అమెరికాతో భారతదేశం 500 బిలియన్ డాలర్ల విలువైన వస్తువులు దిగుమతి అవుతాయని, రష్యాలో చమురు కొనుగోళ్లపై భారత దేశ విధానాలను అమెరికా నిర్దేశిస్తుందని, మోడీ అధికారం లో రాకమునుపు 2.93 శాతం ఉన్న సుంకం 18 శాతానికి ఒప్పందం చేసుకుందని, భారతదేశంలోని ఎగుమతి వస్తువులకు ఒక శాతం పన్ను మాత్రమే విధించడం వలన భారతదేశ ప్రజలపై లక్షల కోట్ల రూ.. లు భారం పడుతుందని, దీనివలన వార్షిక వాణిజ్య లోటు పెరుగుతుందని, అమెరికా భారత్ ఒప్పందాలను వ్యతిరేకించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అఖిలభారత ఐక్య రైతు సంఘం రాష్ట్ర నాయకులు సిరికొండ రామారావు, గడ్డల ముత్యాలరావు, జిల్లా నాయకులు కట్టం వీరాస్వామి పాల్గొన్నారు.

## కాలేజీ బస్సు ప్రమాదంపై మంత్రి కందుల దుర్గేష్ ఆగ్రహం ..

# అధికారులకు కీలక ఆదేశాలు జారీ

ప్రజలకు చేరువ
నిడదవోలులో సోమవారం సాయంత్రం చోటుచేసుకున్న ప్రైవేట్ కాలేజీ బస్సు ప్రమాదంపై రాష్ట్ర సినిమాటోగ్రఫీ, పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి వర్యులు కందుల దుర్గేష్ తీవ్రంగా స్పందించారు. ఎస్.ఎఫ్.ఎస్ జూనియర్ కాలేజీకి చెందిన బస్సు స్టీరింగ్ రాడ్ విరిగిపోవడం వల్ల విద్యుత్ స్తంభాన్ని ఢీకొట్టిన ఘటనపై ఆయన అధికారులతో మాట్లాడారు. బస్సులో ఉన్న విద్యార్థులందరూ సురక్షితంగా ఉన్నారని మంత్రి దుర్గేష్ ధృవీకరించుకున్నారు. స్వల్ప గాయాలైన క్లీనర్‌కు మెరుగైన వైద్యం అందించాలని సూచించారు. ప్రమాదం కారణంగా నిలిచిపోయిన విద్యుత్ సరఫరాను తక్షణమే పునరుద్ధరించాలని విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు. ప్రజలకు ఇబ్బంది కలగకుండా యుద్ధప్రాతిపదికన పనులు పూర్తి చేయాలని స్పష్టం చేశారు. విద్యా సంస్థల బస్సుల కండిషన్‌పై మంత్రి దుర్గేష్ సీరియస్ అయ్యారు. ప్రైవేట్ విద్యా సంస్థల బస్సులకు తక్షణమే ఫిట్‌నెస్ పరీక్షలు నిర్వహించాలని రవాణా శాఖ అధికారులను ఆదేశించారు. నిబంధనలు అతిక్రమించి, విద్యార్థుల ప్రాణాలతో చెలగాటమాడే విద్యా సంస్థలపై కఠిన చర్యలు తీసుకోవాలని హెచ్చరించారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. విద్యార్థుల భద్రత విషయంలో ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీ పడే ప్రసక్తి లేదని, విద్యా సంస్థలు తమ వాహనాల నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని మంత్రి కందుల దుర్గేష్ ఈ సందర్భంగా ఒక ప్రకటనలో పేర్కొన్నారు.



# మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు విశ్వక్ సేన్‌కు ఆహ్వానం



ప్రజలకు చేరువ
తెలుగు సినీ హీరో విశ్వక్ సేన్‌ను శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు జనసేన పార్టీ ఉమ్మడి చిత్తూరు జిల్లా కార్యదర్శి అంజూరు చక్రధర్ ఆహ్వానించారు. సోమవారం తిరుపతికి వచ్చిన విశ్వక్ సేన్‌ను తిరుపతి అంతర్జాతీయ విమానాశ్రయంలో అంజూరు చక్రధర్ మర్యాదపూర్వకంగా కలుసుకుని, శ్రీకాళహస్తి క్షేత్రంలో నిర్వహించనున్న మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల వివరాలను తెలియజేస్తూ అధికారికంగా ఆహ్వాన పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మహాశివరాత్రి సందర్భంగా జరిగే బ్రహ్మోత్సవాలు భక్తుల విశేష పాల్గొనింపుతో ఘనంగా జరగనున్నాయని తెలిపారు.

# ప్రేమ వ్యవహారంలో యువకుడి మృతి - కుటుంబ సభ్యుల ఆవేదన



ప్రజలకు చేరువ
తిరుపతి జిల్లా పెళ్లకూరు మండలం కానూరు గ్రామానికి చెందిన బత్తల చందు (23) ప్రేమ వ్యవహారానికి సంబంధించిన కారణాలతో మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఈ ఘటనపై శ్రీకాళహస్తి ప్రభుత్వ ఆసుపత్రి వద్ద యువకుడి తల్లిదండ్రులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనపై ఫిర్యాదు స్వీకరించి కేసు నమోదు చేసినట్లు తెలిపారు. అన్ని కోణాల్లో దర్యాప్తు జరిపి పూర్తి వివరాలు తెలియజేస్తామని పోలీసులు పేర్కొన్నారు.

# బసవ రామకృష్ణ కుటుంబ సభ్యులకు పరామర్శ

ప్రజలకు చేరువ



పశ్చిమగోదావరి జిల్లా తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి శ్రీ బసవ రామకృష్ణ సోదరులు బసవ సత్యనారాయణ ఇటీవల అనారోగ్యంతో కాలం పూర్తి చేసిన సందర్భంగా బసవ రామకృష్ణ కుటుంబాన్ని తణుకు మాజీ మున్సిపల్ చైర్మన్ ముళ్ళపూడి రేణుక,ముళ్లపూడి హరిబాబు,మాజీ మున్సిపల్ చైర్మన్ పరిమి వెంకన్న బాబు పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

# వైసీపీ కుటిల రాజకీయాలకు టీడీపీ అడ్డుకట్ట - వజ్రం కిషోర్

ప్రజలకు చేరువ



రాష్ట్రంలో కులాల పేరుతో విభేదాలు సృష్టించేందుకు వైసీపీ ప్రయత్నిస్తోందని, అలాంటి రాజకీయాలను ప్రజలు తిప్పికొట్టాలని టీడీపీ శ్రీకాళహస్తి పట్టణ కార్యనిర్వాహక కార్యదర్శి వజ్రం కిషోర్ అన్నారు. పార్టీ శ్రేణులు క్రమశిక్షణతో పనిచేస్తూ ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. మంగళగిరిలో టీడీపీ కేంద్ర కార్యాలయంలో జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌ను కలిసిన సందర్భంగా, వైసీపీ అరాచక రాజకీయాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచనలు అందినట్లు తెలిపారు. కులం, మతం, ప్రాంతం పేరుతో ప్రజలను విభజించే ప్రయత్నాలు సఫలీకృతం కావని పేర్కొన్నారు. ఎన్టీఆర్ నుంచి చంద్రబాబు నాయుడు వరకు కాపుల అభ్యున్నతికి టీడీపీ కృషి చేసిందని, ఆ వర్గాన్ని పార్టీ నుంచి దూరం చేయడం సాధ్యం కాదన్నారు. తిరుమల లడ్డూ అంశంపై అసత్య ప్రచారాలు జరుగుతున్నాయని, ప్రజలు వాటిని నమ్మరని తెలిపారు. రాష్ట్రంలో చంద్రబాబు నాయకత్వంలోని ఎన్డీయే ప్రభుత్వం కొనసాగుతుందని, రౌడీయిజం రాజకీయాలకు చోటు లేదని స్పష్టం చేశారు

# సర్పంచుల సమస్యలపై అదనపు కమిషనర్‌కు వినతి

**- బిల్లుల అప్లోడ్‌పై ఆంక్షలు తొలగించాలంటూ ఏపీ సర్పంచుల సంఘం డిమాండ్**





ప్రజలకు చేరువ
ఏపీ పంచాయతీరాజ్ అదనపు కమిషనర్ డాక్టర్ ఎం. సుధాకర రావుతో సోమవారం తాడేపల్లిలోని కమిషనర్ కార్యాలయంలో ఏపీ సర్పంచుల సంక్షేమ సంఘం ప్రతినిధులు సమావేశమయ్యారు. ఈ సమావేశంలో రాష్ట్రవ్యాప్తంగా సర్పంచులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ సమావేశంలో ఆంధ్రప్రదేశ్ అగ్నికుల క్షత్రియ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్, ఏపీ సర్పంచుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు చిలకలపూడి పాపారావు, అఖిల భారత పంచాయతీ పరిషత్ (ఢిల్లీ) జాతీయ ఉపాధ్యక్షుడు, ఏపీ సర్పంచుల సంక్షేమ సంఘం ముఖ్య సలహాదారుడు డాక్టర్ జాస్తి వీరాంజనేయులు పాల్గొన్నారు. గ్రామ పంచాయతీల్లో చేపట్టిన అభివృద్ధి పనులకు సంబంధించిన మెజర్‌మెంట్ బుక్ పూర్తయినా, స్థానిక నాయకుల జోక్యంతో అనేక చోట్ల బిల్లులు అప్లోడ్ చేయకుండా అడ్డుకుంటున్నారని వారు అదనపు కమిషనర్ దృష్టికి తీసుకువెళ్లారు. ముఖ్యంగా కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన 15వ ఆర్థిక సంఘం నిధులతో చేపట్టిన సీసీ రోడ్లు, సైడ్ డ్రైన్లు తదితర అత్యవసర పనులకు కూడా బిల్లులు పెట్టేలా కార్యదర్శులు (పీడీఓలు) స్వేచ్ఛగా అప్లోడ్ చేసే విధంగా స్పష్టమైన సర్కులర్ జారీ చేయాలని కోరారు.
అలాగే గతంలో జారీ చేసిన సర్కులర్‌ను సవరించి, సర్పంచులు ఎదుర్కొంటున్న సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలని, స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులకు గౌరవ వేతనాలు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. సర్పంచుల విన్నపాలను శ్రద్ధగా విన్న అదనపు కమిషనర్ డాక్టర్ ఎం. సుధాకర రావు, ఈ విషయాన్ని ప్రభుత్వంతో పాటు కమిషనర్ దృష్టికి తీసుకెళ్లి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని స్పష్టమైన హామీ ఇచ్చారు.

# తమ్మన మల్లికార్జున్ రావు ఉన్నత పాఠశాలలో ఈనెల 14,15 తేదీలలో వాలీబాల్ టోర్నమెంట్.

**- కరపత్రాలు ఆవిష్కరించిన ఆర్గనైజింగ్ కమిటీ.**



ప్రజలకు చేరువ
మండల కేంద్రమైన భట్టిప్రోలు లోని తమ్మన మల్లికార్జునరావు ఉన్నత పాఠశాలలో ఈనెల 14,15 తేదీలలో స్వర్గీయ పులికొండ రాధాకృష్ణ గుప్తా,కొసన సుబ్బారావు ఎన్ డి ఎస్ మెమోరియల్ రాష్ట్రస్థాయి వాలీబాల్ ఇన్విటేషన్ పోటీలు జరుగుతాయని వాలీబాల్ టోర్నమెంట్ ఆర్గనైజింగ్ కమిటీ సభ్యులు సోమవారం తెలిపారు. స్థానిక పాఠశాలలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ 14వ తేదీ ఉదయం నుంచి ప్రారంభమయ్యే ఈ పోటీలు ఫ్లడ్ లైట్స్ కాంతులతో పగలు, రాత్రి నిర్వహించబడతాయన్నారు. పోటీలకు ముఖ్య అతిథిగా జాతీయ అర్జున,ద్రోణాచార్య అవార్డు గ్రహీత ఇండియన్ వాలీబాల్ కోచ్ అరికపూడి రమణారావు విచ్చేస్తున్నట్లు వారు తెలిపారు. పోటీలలో విజేతలైన వారికి మొదటి బహుమతి గా రూ 25000 లు,రెండవ బహుమతి రూ 20,000 లు,మూడవ బహుమతి రూ 15000లు,నాలుగవ బహుమతి రూ 10000 లు అందిస్తారని ఇవి కాక క్రీడా ప్రతిభ కనపరిచిన నలుగురికి నగదు బహుమతులు ఇవ్వటం జరుగుతుందని వారు తెలిపారు. ప్రారంభం రోజు కృష్ణ..గుంటూరు జిల్లాల మహిళా వాలీబాల్ ఎగ్జిబిషన్ మ్యాచ్ ఉదయం 9 గంటలకు నిర్వహిస్తారని వారు తెలిపారు. ఈ సమావేశంలో కమిటీ అధ్యక్షులు పులికొండ మల్లికార్జునరావు, కార్యనిర్వాహక అధ్యక్షులు అల్లాబక్షు, కన్వీనర్ కరీంశెట్టి సుబ్బారావు, కార్యదర్శి వంగర శేషగిరిరావు,షేక్ కరీముల్లా,గార్యాల వెంకటేశ్వరరావు,గల్లా వెంకట శివ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# పల్నాడు జిల్లా రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ అధ్యక్షుడిగా నాగమల్లేశ్వరరావు

ప్రజలకు చేరువ
పల్నాడు జిల్లా రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ అధ్యక్షుడిగా నాంపల్లి నాగమల్లేశ్వరరావు వరుసగా రెండోసారి ఎన్నికయ్యారు. ఆదివారం నిర్వహించిన అసోసియేషన్ ఎన్నికల్లో సభ్యులందరూ ఆయనపై పూర్తి విశ్వాసాన్ని ప్రకటిస్తూ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నాగమల్లేశ్వరరావుకు రెవెన్యూ సంఘాల్లో సుదీర్ఘ అనుభవం ఉంది. గతంలో ఆయన ఉమ్మడి గుంటూరు జిల్లా రెవెన్యూ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శిగా సమర్థవంతంగా పనిచేశారు. పల్నాడు జిల్లా ఆవిర్భావం తర్వాత మొదటి అధ్యక్షుడిగా బాధ్యతలు నిర్వహించారు. ప్రస్తుతం ఆయన పల్నాడు జిల్లా జేఏసీ ( జేఏసీ) చైర్మన్‌గా కూడా కొనసాగుతున్నారు. రెండోసారి అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన నాగమల్లేశ్వరరావు మాట్లాడుతూ.. రెవెన్యూ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి, వారి హక్కుల సాధనకు నిరంతరం కృషి చేస్తానని ఈ సందర్భంగా తెలిపారు. తనపై నమ్మకంతో మళ్ళీ బాధ్యతలు అప్పగించిన ప్రతి ఒక్కరికీ ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు. ఆయన ఎన్నిక పట్ల జిల్లాలోని రెవెన్యూ సిబ్బంది, పలువురు అధికారులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు.



# మహా శివరాత్రి శుభాకాంక్షలు: అమరావతి పోలీసుల ముఖ్య విజ్ఞప్తి

ప్రజలకు చేరువ
అమరావతి పోలీసు వారి తరఫున ప్రజలకు శివరాత్రి శుభాకాంక్షలు శివరాత్రి పండుగ సందర్భంగా సుదూర ప్రాంతాల నుంచి మీ పట్టణ ప్రాంతాలకు గ్రామీణ ప్రాంతాలకు వెళుతున్న సమయంలో తగు జాగ్రతలు తీసుకోవలిసిందిగా అమరావతి పోలీసు వారు తెలుపుతున్నారు శివరాత్రి పండుగ సమయంలో ఇతర ప్రాంతాల నుంచి తమ సొంత ఊర్లకు ద్విచక్ర వాహనాలు మరియు కార్లలో జాతీయ రాష్ట్ర రహదారులపై ప్రయాణం చేస్తున్న వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించి సురక్షితంగా ఇంటికి చేరాలని తప్పనిసరిగా ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాలని విజ్ఞప్తి మరియు కార్లలో ప్రయాణించే వాహనదారులు తప్పనిసరిగా సీట్ బెల్ట్ పెట్టుకోవాలి. తోటి వాహన దార్లను ఇబ్బందులకు గురి చేయవద్దు ముఖ్యంగా మద్యం సేవించి వాహనాలు నడపడం చాలా ప్రమాదకరం మరియు చట్టరీత్యా నేరం అతివేగం ప్రమాదకరమని గుర్తించాలి . నిదానంగా వెళ్ళండి ఇంటికి సురక్షితంగా చేరండి ఏదైనా జరగరాని ఘటన జరిగితే అది పండుగ రోజున మీ కుటుంబాలలో మాయని మచ్చగా మారుతుందని మరిచిపోవద్దు మరియు కార్లలో ప్రయాణిస్తున్న సమయంలో ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ మీ గమ్యస్థానాలకు సురక్షితంగా చేరుకోవాలని అమరావతిపోలీసు వారు విజ్ఞప్తి చేస్తున్నారు.



# ద్విచక్ర వాహనదాలకు హెల్మెట్ల పంపిణీ.

ప్రజలకు చేరువ
ప్రమాదాల నుండి రక్షణ పొందేందుకు హెల్మెట్ ఎంతగానో ఉపయోగపడుతుందని ఎస్ఐ రాజశేఖర్ అన్నారు. సోమవారం సాయంకాలం వాహనాల తనిఖీ చేపట్టారు. హెల్మెట్లు లేని వాహనాలకు అపరాధ రుసుము విధించి వారికి హెల్మెట్లు కొనుగోలు చేసి సీఐ అచ్చయ్య చేతుల మీదుగఅందించారు. రోడ్డు ప్రమాదాల వల్ల నిండు ప్రాణాలు బలవుతున్నాయన్నారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని లేకుంటే లైసెన్స్ రద్దు చేస్తామన్నారు.